కార్యకర్తల రక్షణకు డిజిటల్ బుక్

- వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి
- అధికారులు చట్టం ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచన



డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న సుధీర్‌భార్గవ్‌రెడ్డి, నాయకులు

సత్తెనపల్లి: కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికే డిజిటల్ బుక్ అని వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం డిజిటల్ బుక్ యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్‌భార్గవ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు శ్రీరామరక్షగా, భరోసా కోసమే వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ తీసుకొచ్చారన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కూటమి

కూటమి 15 నెలల పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అక్రమ కేసులు నమోదు చేయడంతో చాలా మంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలు అన్యాయానికి గురయ్యారన్నారు. అరాచకాలను ఆపకుంటే వేధింపులకు పాల్పడిన వ్యక్తుల పేర్లు డిజిటల్ బుక్‌లో నమోదవుతాయన్నారు. కూటమి హయాంలో సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు ఇంటిపై కూటమి నేతలు దాడులు చేయడమే కాక పోలీసుల వేధింపులకు మనస్తాపంతో అతను ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. ఆ కుటుంబ పరామర్శకు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వస్తే ఆంక్షలు విధించి అనేకమందిపై అక్రమ కేసులు పెట్టారన్నారు. సత్తెనపల్లి, ముప్పాళ్ళ,రాజుపాలెం, నకరికల్లు మండలాల్లో పలువురుపై దాడులు జరిగాయన్నారు. కూటమి నేతలు చెప్పారని పోలీసులు అక్రమ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేస్తే తమ పార్టీ అధికారంలోకి వచ్చాక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు తమ ఉద్యోగ ధర్మాన్ని సజావుగా నిర్వర్తించాలన్నారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక మంచి పాలన అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జగనన్న డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆయన ఆవిష్కరించారు. తొలుత కొర్లకుంట ఆత్మహత్యకు కారకుడైన అప్పటి సత్తెనపల్లి రూరల్ సీఐ రాజేష్ కుమార్ పేరును డిజిటల్ బుక్‌లో నమోదు చేసేందుకు అందరూ అంగీకారం తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు డాక్టర్ గీతాహసంతి, రమావత్ కోటేశ్వర రావునాయక్, పంచుమర్తి అప్పారావు, షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, నక్కా శ్రీనివాసరావు, వేపూరి శ్రీనివాసరావు, భవనం రాఘవరెడ్డి, అచ్యుత శివప్రసాద్, ఎంజీఎం రామలింగారెడ్డి(చిన్నా), కళ్లం విజయభాస్కరరెడ్డి, షేక్ మాబుహుస్సేన్, షేక్ జానీ, దార్ల ఏడుకొండలు, షేక్ ముక్తార్, కొర్లకుంట వెంకటేశ్వర్లు, ఇందూరి నరసింహారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, చిలుకా జయపాల్, కంఠమనేని చందు, గొలమారి వెంకట్రామిరెడ్డి, యర్రం మణికంఠరెడ్డి, కూకుట్ల శ్రీనివాసరావు, సయ్యద్ గోరా, యాసారపు బాబు, వేల్పుల వెంకటేశ్వర్లు, బండి కోటినాగిరెడ్డి, పెద్దింటి నాగేశ్వరరావు, కొణతం స్వాతి, తుమ్మల వెంకటేశ్వరరావు, వల్లెం నరసింహారావు, ఉల్లంఘుల ప్రసాద్ బాబు, చేవూరి మధు, నేతలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

5 వేల సంచుల పంపిణీ



సత్తెనపల్లి: మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ప్రారంభించిన వాసవీ సేవా సమితి 30 వసంతాల వేడుకల్లో భాగంగా రోశయ్య 92వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వాసవి సేవా సమితి జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో 5 వేల నార సంచులు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వాసవి సేవా సమితిల సమాఖ్య వ్యవస్థాపకుడు చీతిరాల గురుపెద్దన్న, అయినవోలు కోటేశ్వరరావు, కొల్లిపర కాశీవిశ్వనాథం కొప్పు రావూరి చిన్న కనకయ్య, అవుతు నారపురెడ్డి, ఆతుకూరి నాగేశ్వరరావు, దేవరశెట్టి రవికుమార్, కుకుట్ల శ్రీనివాసరావు, దివ్వెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు



అమరావతి: అమరారామంలో శ్రీషిర్డీ సాయి-పర్తిసాయి కపోతేశ్వర ధ్యానమందిరంలో సాయినాథుడి జయంతిని ఆదివారం నిర్వహించారు. బాబాకు సుప్రభాత సేవ, నగర సంకీర్తన, హారతి ఇచ్చారు. కలశాలతో పవిత్ర కృష్ణానదీ జలాలను ఊరేగింపుగా మందిరానికి తెచ్చి సాయిబాబాను అభిషేకించారు. భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆరుగంటలకు గ్రామోత్సవం, ఊయల సేవ జరిగాయి.

భగత్‌సింగ్ యువతకు ఆదర్శం



క్రోసూరు: దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్ స్ఫూర్తిని విద్యార్థులు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గరల్స్ పల్నాడు జిల్లా కమిటీ సభ్యురాలు గర్నెపూడి మాధవి అన్నారు. ఆదివారం ఊటుకూరులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, గుర్రం జాషువాల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్, గుర్రం జాషువా జీవిత విశేషాలను విద్యార్థులకు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, సీఐటీయూ మండల కార్యదర్శి జి.మహేష్, జి.సతీష్, సీహెచ్ సంధ్య, మహిమ, హేమీమా తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసుల నమోదు

సత్తెనపల్లి: భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా కుటుంబ కలహాల నేపథ్యంలో ఇరువర్గాలపై కౌంటర్ కేసులు నమోదయ్యాయి. పట్టణంలోని 22వ వార్డు నాగన్నకుంటకు చెందిన సయ్యద్ ఇలియాజ్, సయ్యద్ ఫాతిమాకు 2012లో వివాహమైంది. ఇలియాజ్ హోటల్‌లో పనిచేస్తుండగా ఫాతిమా క్రోసూరు పీహెచ్‌సీలో చేస్తుంటుంది. వీరికి ఒక కుమార్తె. వారు తరచూ గొడవలు పడుతుండటతో ఈ ఏడాది జనవరిలో కేసు నమోదైంది. అయినా గొడవలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో ఫాతిమా తల్లి అయిన సయ్యద్ షంషూన్‌ను వైద్యశాలకు తీసుకెళుతుండగా ఒక్క సారిగా ఇలియాజ్ కత్తితో దాడి చేశాడని, ఈ క్రమంలో తన చేయి పూర్తిగా తెగి 15 కుట్లు పడ్డాయని, ఫాతిమాకు గాయాలయ్యాయని, సయ్యద్ షంషూన్ ఫిర్యాదు చేశారు. ఇలియాజ్‌తో పాటు మరో నలుగురిపై కేసు నమోదైంది. అలాగే 10.30 గంటల సమయంలో తాను ఇంటికి వెళుతుండగా సయ్యద్ షంషూన్‌తో పాటు మరో పది మంది మహిళలు తన కళ్లో కారం కొట్టి కర్రలు, రాడ్లతో పాటు దాడి చేశారని ఇలియాజ్ పోలీసులకు తెలిపాడు. కత్తితో దాడికి యత్నించగా తాను నెట్టివేయడంతో వారికే తగిలిందని, తనకు తల, వీపు, ఎడమ కాలుకు గాయాలయ్యాయని సయ్యద్ ఇలియాజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సయ్యద్ షంషూన్ తోటు మరో 10 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇరువర్గాలకు చెందిన 16 మందిపై పట్టణ ఎస్ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేశారు.

ఊరంతా వైభవంగా..

దసరా ఉత్సవాలు


సత్తెనపల్లి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో శ్రీదుర్గాదేవి


బెల్లంకొండలో ప్రసన్న చండికగా

సత్తెనపల్లి: దసరా శరన్నవరాత్రోత్సవాలు ఊరూరా అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో 7వ రోజు ఆదివారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహాచండీదేవి, త్రిశక్తిదుర్గాపీఠంలో శ్రీచండీదేవి, గుంటూరు రోడ్‌లోని సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో దుర్గాదేవిగా, వెంకటపతికాలనీలోని లక్ష్మీ ప్రత్యంగిరా అమ్మవారిపీఠంలో, నీలంపాటి లక్ష్మీ అమ్మవారిని రజత కవచాలంకృతదేవిగా, మున్సిపల్ కార్యాలయ సమీపంలోని మేదర సంఘ రామాలయం వద్ద చండీదేవిగా, వడ్డవల్లి పెద్దబొడ్డురాయి సెంటర్‌లో మహచండీదేవిగా, కొత్తపేట మహాలక్ష్మమ్మ చెట్టువద్ద గాయత్రీదేవిగా, వడ్డవల్లి రామాలయం వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అమ్మవారిని శ్రీమహాచండీదేవిగా అలంకరించి పూజలు నిర్వ హించారు. కొమెరపూడిలోని రేణుకా అంకమ్మ దేవాలయంలో శ్రీమహాచండీదేవిగా, పెదమక్కెన గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం లో అమ్మవారిని శ్రీవారాహిదేవిగా అలంక రించి పూజలు చేశారు.

అనంతవరం(క్రోసూరు): అనంతవరంలో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శాకంబరీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఏర్పాట్లను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

రాజుపాలెం: బ్రాహ్మణపల్లి శివాలయంలో నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ దేవతామూర్తులుగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆదివారం శ్రీఅన్నపూర్ణాదేవి మహాచండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి కోనూరి శ్రీనివాసశర్మ ప్రత్యేక పూజలు చేశారు.

రాజుపాలెంలో..

అంకమ్మతల్లి దేవాలయంలో అమ్మవారు మహాచండీ అలంకారంలో దర్శనమిచ్చారు.


అచ్చంపేట: స్థానిక శ్రీ సీతారామస్వామి దేవాలయంలో ఆదివారం సీతాదేవి ధనలక్ష్మిగా భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేశారు.

క్రోసూరు: క్రోసూరులోని వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు ఆదివారం కాత్యాయనీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు..


ముప్పాళ్ళ: లంకెలకూరపాడు శివాలయంలో దసరా శ్రీమహాచండి అలంకారంలో అమ్మవారు ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. కుంకుమ పూజలు, హోమాలు చేశారు.

బెల్లంకొండ: మండల కేంద్రంలోని మహాలక్ష్మీ పీఠంలో ఆదివారం అమ్మవారు ప్రసన్న చండికాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఏడవ రూపం బ్రహ్మచారిణి అవతారమని శతాధిక ప్రతిష్ఠాచార్య పులుపుల వేంకట ఫణికుమార శర్మ తెలిపారు. నాగిరెడ్డిపాలెం దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.


సత్తెనపల్లి త్రిశక్తిదుర్గా పీఠంలో మహా చండీదేవి


పెదమక్కెన మల్లికార్జున స్వామి దేవాలయంలో ..


క్రోసూరు వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయంలో


అనంతవరంలో శాకంబరీ దేవీగా


బ్రాహ్మణపల్లి శివాలయంలో..

జాషువా కవిత్వం యువతకు మార్గదర్శకం


సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌రోడ్‌లో జాషువా విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

సత్తెనపల్లి: గుర్రం జాషువా కవిత్వం యువతకు మార్గదర్శకమని వైఎస్సార్ సీపీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలుక జయపాల్ అన్నారు. పటణంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లో జాషువా విగ్రహం వద్ద ఆదివారం మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జయపాల్ మాట్లాడుతూ జాషువా తనకు ఎదురైన అవమానాలనే ఆయుధాలుగా మలచుకున్నారన్నారు. తొలుత జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పార్టీ నాయకులు అచ్యుత శివప్రసాద్, షేక్ మాబూహుస్సేన్, షేక్ జానీ(గుంటూరు జానీ), పెద్దింటి నాగేశ్వరరావు, బొడ్డు వెంకటేష్, వల్లెం నరసింహారావు, చిలుకా రమణయ్య, ఉల్లంఘుల ప్రసాద్, అఖిల్, గుంటగాని అభి, చంటి, బండారు అనిల్, రియాజ్, తది తరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యాన

పట్టణంలోని రైల్వే స్టేషన్‌రోడ్‌లో గుర్రం జాషువా విగ్రహం వద్ద గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాషువా విగ్రహం వద్ద నివాళులర్పించారు. సీనియర్ న్యాయవాది బత్తిన శ్రీనివాసబాబు మాట్లాడుతూ అణగారిన వ్యవస్థ అభ్యుదయానికి నాంది పలికి, మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా సాహిత్య విప్లవ శంఖాన్ని పూరించిన మానవతావాది గుర్రం జాషువా అని గుర్తు చేశారు. సంస్థ కోశాధికారి కలపాల ప్రేమ్ కుమార్, సంస్థ ఉపాధ్యక్షుడు ఏఎస్ఆర్.జక్కం, కార్యదర్శి గుజ్జర్లపూడి సురేష్ బాబు, సభ్యులు జి.జాన్ బాబు, జి.జయకుమార్, కె.కోటేశ్వరరావు, జి.అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.


రైల్వేస్టేషన్‌రోడ్‌లో నివాళులర్పిస్తున్న గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ బాధ్యులు

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో...

పట్టణంలో పుతుంభాక వెంకటపతి భవన్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాషువా జయంతి జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడుతూ సామాజిక ప్రయోజనాలకే జాషువా కవిత్వం రాశారన్నారు. ప్రజాసంఘాల నాయకులు పి.మహేష్, జి.విజయకుమార్, డి.విమల, కె. శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం,పాట్టి సూర్యప్రకాశరావు, జి.రజిని పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై పోరాడిన జాషువా

సత్తెనపల్లి: అక్షరమే ఆయుధంగా మూఢనమ్మకాలపై పోరాడిన వ్యక్తి గుర్రం జాషువా అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అన్నారు. రచయిత, కవి, సాహితీకారుడు గుర్రం జాషువా 130 జయంతి వేడుకలను పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ అభ్యుదయ భావాలతో సమసమాజం కోసం నిరంతరం పాటుపడిన నవయుగ కవితా చక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు. విశ్వ మానవ కల్యాణానికి తన కవిత్వాన్ని అంకితమిచ్చి ఆధునిక తెలుగు కవుల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించిన కవి చక్రవర్తి గుర్రం జాషువా అన్నారు. ఆ మహనీయుడు అందరికీ ఆదర్శమన్నారు. ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కోడిరెక్క దేవదాస్, జూపల్లి పాల్, తలతల భాస్కరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.


జాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి, నాయకులు

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

సత్తెనపల్లి: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనందకుమార్ ఆదివారం తెలిపారు. సమావేశంలో అజెండాలోని అంశాలపై చర్చించి ఆమోదిస్తారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, అన్ని వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సెక్షన్ హెడ్లు హాజరు కావాలని కోరారు.

పాలిథిన్‌తో పర్యావరణానికి హాని

అమరావతి సేవా సమితి అధ్యక్షుడు వీరాంజనేయులు


సత్తెనపల్లి రాజీవ్‌గాంధీ మార్కెట్‌లో నార సంచులు పంపిణీ చేస్తున్న గొల్లపల్లి

సత్తెనపల్లి: పాలిథిన్ సంచులు పర్యావరణానికి హాని కలిగిస్తాయని అమరావతి సేవా సమితి అధ్యక్షుడు గొల్లపల్లి వీరాంజనేయులు అన్నారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ ఆవరణలో ఉపాధ్యాయుడు గుండ్లపల్లి కృష్ణ ఆర్థిక సాయంతో అమరావతి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా నారసంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ చాలా మంది మార్కెట్‌కి వెళ్లినప్పుడు పాలిథిన్ సంచులను వాడటం ఒక అలవాటుగా మారిపోయిందన్నారు. అవి భూమిలో కుళ్లడానికి వందేళ్లకు పైగా పడుతుందని తెలిసినా ఇంకా నిర్లక్ష్యంగానే ఉన్నారన్నారు. పాలిథిన్‌కు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ సంచులను వాడాలని సూచించారు. నార సంచులు వినియోగిస్తే పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా దేశ సంప్రదాయాలను కొనసాగించగలుగుతామన్నారు.
ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాలిథిన్ సంచులను నిషేధించాలన్నారు. కార్యక్రమంలో అమరావతి సేవా సమితి బాధ్యులు నాగమల్లేశ్వరరావు, షారోన్, గుంటనాల గోపి ఉత్తేజ్, అబ్దుల్ రెహమాన్, ఇశ్రాయేలు, లోకేష్, తదితరులు ఉన్నారు.

● రహదారుణాలు


పెద్దకూరపాడు బుచ్చిపాలెం మధ్య ప్రమాదకరంగా రోడ్డు


రోడ్డు మధ్యలో అధ్వానంగా..


అత్తులూరు రహదారిలో పెద్ద పెద్ద గుంతలు

పెద్దకూరపాడు - అత్తలూరు వెళ్లే రహదారి దారుణంగా కనిపిస్తోంది. దారి మధ్యలో పెద్ద గోతులు, కోతతో ప్రయాణికులు ఇటు రావాలంటే భయపడుతున్నారు.
ఇటుగా ఇసుక లారీలు తిరుగుతుండటంతో రోడ్డు గోతులమయమైంది. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉండటంతో రోజూ ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటూనే ఉంటోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రహదారి నిర్మాణానికి రూ. రెండు కోట్లు నిధులు మంజూరైనట్లు ప్రజాప్రతినిధులు ప్రకటించినా కార్యరూపం దాచలేదు. కనీస మరమ్మతులు జరగడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

–పెదకూరపాడు

కొరవడిన పారిశుద్ధ్యం


పెద్దకూరపాడు ఎస్సీ కాలనీలో మురుగు నిల్వ


ఆనందపేటలో బాప్టిస్ట్ చర్చికి వెళ్లే దారిలో మురుగునీరు

పెదకూరపాడు: పెదకూరపాడులో పారిశుద్ధ్యం కొరవడింది. ఈ ప్రాంతంలో సైడ్ కాలువలు లేకపోవడంతో వాడుకనీరు నిలిచి దోమలకు ఆవాసంగా మారుతోంది. దోమల దెబ్బకు వ్యాధులు ప్రబలుతున్నాయి. పంచాయతీ అధికారులు కనీసం ఫాగింగ్ కూడా చేయటం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు ముందుకు కదలడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

గర్భాశయ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్

పిడుగురాళ్ల: గర్భాశయ క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు సూచించారు. మండలంలోని జానపాడులో సచివాలయం వద్ద గర్భాశయ క్యాన్సర్ రాకుండా వంద మందికి వ్యాక్సిన్‌ను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, డాక్టర్ ఉన్నం కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

దాచేపల్లి: యువత సన్మార్గంలో నడవాలని పాస్టర్ గనుపల్లి శ్యాం ప్రసన్నకుమార్ అన్నారు. మండలంలోని కేసానుపల్లి, దాచేపల్లి దక్షిణగడ్డ లూథరన్ చర్చిల్లో యువజనుల ఆదివారం ప్రత్యేక ఆరాధనలు జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. యవ్వనప్రాయంలో యువత నడతను సరిచేసుకోవాలని, చెడుమార్గాల్లో కాకుండా మంచి మార్గంలో నడిస్తే జీవితంలో ఉన్నతమైన స్థానాల్లో ఉండవచ్చునన్నారు. చెడు మార్గాల ఆకర్షణకు బానిసలు కాకుండా ఉండాలని, దైవచింతన ద్వారా మంచి మార్గంలో నడవవచ్చునని ఆయన చెప్పారు. యువజనుల ఆదివారం ఆరాధనల్లో యువతీ, యువకులు గీతాలను ఆలపించారు. క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన యువతకి బహుమతులు అందజేశారు.

జర్నలిస్టులకు హెల్త్ కార్డుల పంపిణీ

సత్తెనపల్లి: జర్నలిస్టుల సంక్షేమానికి పోరాడుతోంది ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని ఆ సంఘ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విద్యధరణి మురళి అన్నారు. పట్టణంలోని కార్తీక్ రెసిడెన్సీలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ లలితా హాస్పిటల్ డాక్టర్ రాఘవ శర్మ, డాక్టర్ విజయ, జనరల్ మేనేజర్ జి.సురేష్ సహకారంతో ఆదివారం జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. సంఘ కార్యవర్గ సభ్యుడు షేక్ సైదా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యధరణి మురళి మాట్లాడుతూ అక్రిడేషన్ ఉన్నా, లేక పోయినా వారు పని చేసే మీడియా గుర్తింపు కార్డుతో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరికీ హెల్త్ కార్డులు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో యూనియన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కె. రాంబాబు, గుంటూరు టౌన్ అధ్యక్షుడు కె. వెంకయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షుడు డీవీఆర్‌కే భువనేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుల్లం శెట్టి నాగరాజు, జాయింట్ సెక్రెటరీ దాసరి విజయబెన్ని బాబు, ఎం రాంబాబు, లలిత వైద్యశాల సిబ్బంది టీ కుమార్‌బాబు, కెపీ తరుణ్‌సింగ్, సత్తెనపల్లి యూనియన్ నాయకులు కంబాల శ్రీనివాస్, వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

క్రోసూరు: త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక పిడుగురాళ్ల కమిటీ, చిలకలూరిపేట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను మండలంలోని ఊటుకూరు, విప్పర్ల గ్రామాల్లో ఆదివారం పరిచయం చేశారు. కార్యక్రమంలో కటికం సైదారావు , యద్దనపూడి వీరాంజనేయులు, కె.అరుణ, కె.కార్తీక్, కె.నారాయణమ్మ, అనురాధ, ఎన్.వెంకటలక్ష్మి, డి.శ్రీను, వీరయ్య పాల్గొన్నారు.